




అనంత శయనంలో హాయిగా కళ్ళు మూసుకొని పడుకున్న భగవాన్ హఠాత్తుగా ఒక రోజు అందరూ నిజం మాట్లాడాలని గట్టిగా హుకుమ్ జారీ చేశారు. విశ్వమంతటా ఆ గొంతు ప్రతిధ్వనించింది. క్షణంలో ప్రపంచమంతటా సత్యం ఢంకా బజాయింపసాగింది. మానవులంతా, చివరికి న్యాయవాదులు కూడా నిజమే చెప్పసాగారు. తత్ఫలితంగా శ్రీమాన్ అల్లాడి శివశంకరశాస్త్రి బారెటాగారు హత్యాకారం

# సత్యంవద

ఎస్. ఎస్. లాల్

చేసిన తన క్లయింట్ వీరమాచవరం కోటయ్య తరఫున కోర్టులో ఇలా చెప్పగలిగారు :

"మిలార్డ్! నా క్లయింట్ వీరమాచవరం కోటయ్య మొదటిరకం బద్మాష్! ఇంతకుముందు ఇతగాడు నాలుగు హత్యలు చేశాడు. ప్రతిసారీ పెద్ద పెద్ద వకీళ్ళ సాయంవల్ల, రికమండేషన్లవల్ల చట్టంనుంచి తప్పించుకుంటున్నాడు. ప్రస్తుతం ఏదో మామూలు వ్యవహారంమీద వృత్తి వృత్యానికే హత్యుణ్ణి కాల్చిచంపానని, వీలుంటే వాడి భార్యా బిడ్డల్నికూడ చంపివుండేవాణ్ణని ఇతనే స్వయంగా నాతో చెప్పాడు...

ఇంత అమానుషంగా, నిర్దయగా హత్యచేసిన ఇతనికి కఠినశిక్ష విధించాలని కోరుతున్నాను. ఇతని తరఫున సాక్షులంతా లంచాలు తిన్నవాళ్ళే. కాబట్టి ఆ సాక్ష్యాలన్నీ అబద్ధాలే. మిలార్డ్! నేను న్యాయస్థానం వారి కాలాన్ని వ్యర్థం చెయ్యను. ఈ ముద్దాయికి ఉరిశిక్ష విధిస్తే నాగుండె చల్లబడుతుంది. ఇతనిదగ్గర్నుంచి ఫీజు రూపంలో తీసుకున్న మూడువేల రూపాయలు మీ సమక్షంలో ఇతని కిచ్చేస్తాను. మిలార్డ్! రామ్‌దయాళ్ వంటి గూండా చేసిన నేరానికి తగిన శిక్ష విధించి ఇటువంటి హంతకులకు గుణపాఠం నేర్పించండి!"

♦ ♦

ఒక రాజకీయ సభలో ప్రధాన మంత్రి ఇరుగుదేశపు ప్రతినిధిని సంబోధించి ఇలా ఉపన్యసించాడు:

"మీ దేశంమీద పెత్తనం చెలాయించడం మా ధ్యేయం. దానికి కారణం మీ దేశంలో సులభంగా



దొరుకుతున్న పెట్రోలు. మిమ్మల్ని, మీ దేశాన్ని ఉద్ధరించి నాగరికుల్ని చేస్తామనడం పచ్చి అబద్ధం. నిజానికి మాకన్నా మీదే గొప్ప నాగరికత. ఒక్క పెట్రోలేకాదు, మీ మత్స్యక్షేత్రాలు, వెండిబంగారు గనులు మా దృష్టి ఆకర్షించాయి. నిజానికి సైన్యశక్తిలేని మీ దేశాన్ని స్వాహా చెయ్యడమే మా ఆశయం. మీ దగ్గిరా యుద్ధపరికరాలు ఉంటే కన్నెత్తి చూసే ధైర్యంకూడా మాకు లేదు. కాని కర్ర ఉన్నవాడే పెత్తనం చేసే రోజులివి.

♦ ♦

కమాల్ మువీటోన్‌వారు విడుదలకు సిద్ధంగా ఉన్న తమ చిత్రం గురించి ఇలా అన్నారు:

"మా కొత్తసినిమా పేరు 'ధనాధన్ వీరుడు' అని ప్రకటించాం. కథ, మాటలు, పాటలు 'అ...ఆ' లు రాని మా డైరెక్టర్‌గారే రాశారు. నిజానికి ఇది నాలుగు ఇంగ్లీషు సినిమాల సంకలనం. ఇంక సంగీతంకూడా అంతే. ఆ దుకాణంలో ఉన్న నాలుగు ఇంగ్లీషు రికార్డులు తెచ్చి పాడించేశాం. ఇక హీరోయిన్ కొత్త అమ్మాయి అన్నామేకాని అది నిజం కాదు. మా పార్ట్‌నర్‌గారికి చాలా కాలంగా పరిచయం ఉన్నమ్మాయి. ఎన్నో చిత్రాల్లో ఎక్స్‌ట్రావేషాలు వేసింది. అసలు ఈ చిత్రం మా సొంత డబ్బుతో తియ్యలేదు. ఏదో కాస్త హంగామా చేసి పలుగురు డిస్ట్రిబ్యూటర్ల దగ్గర డబ్బు గుంజి నాలుగు లక్షలు మిగుల్చుకున్నాం. కాబట్టి ఇది ఫ్లాప్ అయినా మాకు నష్టంలేదు. సినిమా మొత్తంలో చూడదగిన దృశ్యం లేదు. అసలు దీనికి 'ధనాధన్ వీరుడు' అనడం కన్నా 'దండదాసు' అనడం ఉచితం.

♦ ♦



సబ్బుల కంపెనీ ఒకటి ఇలా అడ్వర్టైజ్ చేసింది:

"మహాజనులారా! మా సబ్బుల్లో కొవ్వును కలపమని చెబుతూ ఉంటాము. కాని ఇది పచ్చి అబద్ధం. దీని మూలకాల్లో కొవ్వు కావలసినంత కలిపాము. నిజానికి కొవ్వు లేకుండా సబ్బు తయారు చెయ్యడం సాధ్యంకాదు. అలా చేసినా ఇంత చౌకగా సరఫరా చెయ్యలేం. ఇంత



లాభం గడించలేం. సుప్రసిద్ధ డాక్టర్లకు జబ్బు గుమ్మరించి మా జబ్బు గురించి అభిప్రాయాలు తీసుకుంటున్నామని గూడా ఈ సందర్భంలో చెప్పదలచుకున్నాం. మా చౌక జారు జబ్బుతో వాళ్ళ దేహ రక్షణ చేసుకోడానికి వాళ్ళకేం పిచ్చెక్క లేదు. మా జబ్బు క్వాలిటీ మార్పులేదని అంటూ ఉంటాం తక్కిన వాటిలాగ ఇదీ అబద్ధమే! నిజం చెప్పాలంటే మా జబ్బు కాస్త పాపులారిటీ వచ్చిన తర్వాత దీని మూలకాల్లో అవమానె కలుపుతున్నాం.

♦ ♦

ఒక డాక్టర్ రోగికి ఇలా సలహా ఇచ్చాడు:

"నాయనా! మీకేం జబ్బులేదు. నా జూనియర్ పొట్ట నింపుకోడానికే కలగలిపి కబుర్లు చెప్పాను. వెలిగించి జబ్బు గుంజటనే ప్రతుకు తెలివు రకంగా ఇంగ్లీషు జబ్బుల పేర్లు చెప్పి మిమ్మల్ని హడలగొట్టాను. మీ రక్తం, ఉమ్మి, మూత్రం ఎందుకు పరీక్ష చేయించానో తెలుసా? ప్రతి డాక్టర్ దగ్గర నాకు కమిషన్ ఉంటుంది. మీ గుండెలో అప్పుడప్పుడు వచ్చే నొప్పి కేవలం 'వాయు' కాదని ఇంకా చెబుతున్నాను. మీరు కాస్త తిండి విషయంలో జాగ్రత్తగా ఉంటే మీకే నొప్పి రాదు. మీకు ఇచ్చిన ఇన్జెక్షన్లు కేవలం ఉప్పు నీళ్ళు వాటి వల మీరు మరీ చిక్కిపోయారు. నడిచే శక్తి కూడా సన్నగిల్లింది...



కాని మీ వ్యాధివల్ల మంచిక్కేటటు ఇచ్చి మా అమ్మాయికి పెళ్ళి చేశాను. థాంక్యూ"

♦ ♦

ఒక ప్రొఫెసర్ తన దగ్గర చదువుకుంటున్న కుర్రాడికి ఇలా సర్టిఫికేట్ ఇచ్చాడు:

"మన సీతారాముడు వట్టి బండరాముడు. నాకు తెలిసినంతలో ఆతగాడు ఎన్నడూ క్లాసులో కుదురుగా కూర్చోలేదు. అడపిల్లమీద కాగితబాణాలు, సుద్దముక్కలు విసరడంతో ఆరితేరిన ఘటం. ఇంగ్లీషులో స్పెల్లింగు మిస్టేక్ లేకుండా ఒక్కమాట రాయలేదు, గ్రామర్ తప్పు లేకుండా మాట్లాడలేడు. అయినా కాలేజీ గోడలనిండా ఆతగాడి కవిత్వమే! కళాశాల కక్కుసుల్లో సీతారాముడి చిత్రలేఖనం చూడవచ్చు. మొత్తంమీద వీణ్ణి విద్యార్థి అనడంకన్నా ఉలిపికట్టె అనడం ఉచితం."

♦ ♦

అప్పటికే ముల్లోకాల్లో అల్లకల్లోలం ఆరంభమైంది. వేలాది ప్రజలు నిరుద్యోగులై పోయారు. ఎంతోమంది ఆకలితో చచ్చిపోయారు. దొంగలు, ముఖ్యంగా వ్యాపారులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రపంచమంతటా నిశ్శబ్దం కటిక చీకటిలా పేరుకుంది. మళ్ళీ భగవాన్ ఆకాశం నుంచి భూమివైపు వంగి చూడగానే మనుష్య జాతిమీద దయ కలిగింది. ముక్కోటి దేవతలు ఆయన్ని వేడుకొనక ముందే తన తాకీదు వాపస్ తీసుకున్నాడు, అనాథ రక్షకుడు!

□□□

